# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 181
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
ఏప్రిల్ 16, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




స్థిత ప్రజ్ఞుడు..

## వనం వెంకటేశ్వర్ రావు

- ఆయనకు ఆయనే సాటి.. బోధనలో మేటి
- మ్యాథమెటిక్స్ లో అంతులేని ప్రతిభ
- ప్రభుత్వ అధ్యాపకుడిగా విశిష్ట సేవలు
- పనిచేసిన ప్రతిచోట ప్రత్యేక గుర్తింపు
- ప్రత్యేక కథనం 7వ పేజీలో...





# వర్షార్పణం

- పరకాలలో గాలివాన బీభత్సం
- పొలాల్లో నిలిచిన వర్షపు నీరు
- తడిసిన మిర్చి కల్లాలు
- దెబ్బతిన్న వరి, మొక్క జొన్న చేలు
- విరిగిన చెట్లు, కూలిన విద్యుత్ స్తంభాలు
- లబోదిబోమంటున్న రైతన్నలు

పరకాల నియోజకవర్గ పరిధిలో గాలివాన బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి అన్నదాతలు ఆగమయ్యారు. వరి, మొక్క జొన్న చేలు నేలవాలాయి. పలు గ్రామాల్లో కోతకొచ్చిన వరి పొలాల్లో వర్షపు నీరు చేరడంతో పంట పూర్తిగా దెబ్బతింది. కల్లాల్లో ఆరబోసిన మిర్చి కళ్లెదుటే కొట్టుకుపోయింది. కల్లాల్లోకి వర్షపు నీరు చేరడంతో వరి, మిర్చి తడిసి ముద్దయింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తీవ్రమైన గాలులకు ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపోవడంతో నిలువ నీడ కరువైంది. విక్రయానికి సిద్ధంగా ఉంచిన వరి, మిర్చి పూర్తిగా తడవడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. గాలివాన బీభత్సం రైతులకు కడగండ్లు మిగిల్చింది. లక్షల పెట్టుబడి పెట్టి పండించిన పంట వర్షార్పణం కావడంతో రైతన్నలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పంట పూర్తిగా కోల్పోయిన తమను ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

–వరంగల్ వాయిస్, పరకాల

వివరాలు2లో..



## మా ఉద్యమం ఆగదు

- డబుల్ బెడ్రూమ్స్ సాధనే లక్ష్యం
- మూడో రోజు ముగిసిన దీక్షలు

8లో..




## బైక్ దొంగ అరెస్ట్

- 18 బైకులు, సెల్‌ఫోన్ స్వాధీనం
- వీటి విలువ రూ.10 లక్షలుగా అంచనా

8లో..


JOIN US IN CELEBRATING A LEGACY

We are elated to invite you to the Retirement felicitation celebration of
Sri VANAM VENKATESHWARA RAO, GHM-II
ZPHS (Boys) Shayampet



DATE:17-04-2025 THURSDAY
TIME 12:30PM
VENUE:- SVKK FUNCTION HALL BESIDE ZPHS (BOYS) SHAYAMPET

YOUR PRESENCE WOULD MEAN A LOT TO US!
LUNCH @ 12.30 PM

WITH LOVE AND RESPECT,
CHAIRPERSON AAPC , INCHARGE HM,STAFF& STUDENTS
ZPHS(BOYS) SHAYAMPET



# వర్షార్పణం

- పరకాలలో గాలివాన బీభత్సం
- పొలాల్లో నిలిచిన వర్షపు నీరు
- తడిసిన మిర్చి కల్లాలు
- దెబ్బతిన్న వరి, మొక్క జొన్న చేలు
- విరిగిన చెట్లు, కూలిన విద్యుత్ స్తంభాలు
- లబోదిబోమంటున్న రైతన్నలు

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండలంలో మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన రైతులను నట్టేట ముంచింది. వేలాది ఎకరాల్లో చేతికి అందివచ్చిన మిర్చి, మొక్కజొన్న, వరిధాన్యం నీట మునిగింది. కల్లాల్లో ఆరబోసిన మిర్చి, ధాన్యం తడిసి ముద్దైంది. మామిడి కాయలు నేలరాలాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. ఇండ్ల పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. పరకాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన మిర్చి కళ్ల ముందే కొట్టుకుపోవడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి చేతికి అందివచ్చి మార్కెట్ కు తీసుకుపోయే సమయంలో కురిసిన అకాల వర్షం రైతు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. అసలే గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్న అన్నదాతలపై ప్రకృతి కన్నెర్ర జేయడంతో వారు నిండా మునిగారు. మొక్కజొన్న, వరి చేల పరిస్థితి కూడా ఇందుకు ఏ మాత్రం తీసిపోని విధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో వర్షపు నీరు నీలవడంతోపాటు మొక్కజొన్న, వరి చేలు పూర్తిగా నేల వారాయి. దీంతో రైతన్నలకు లక్షల్లో నష్టం వాటిల్లింది. గ్రామాల్లో ఇండ్లపై రేకులు కొట్టుకుపోవడంతో నిలువ నీడ లేని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## గాలి వాన బీభత్సం

**వరంగల్ వాయిస్, నడికూడ :** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం రైతులు, ప్రజలకు అపార నష్టాన్ని మిగిల్చింది. రాత్రి సమయంలో ఊహించని విధంగా తుఫాను తలపించేలా విపరీతమైన ఈదురుగాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. దాదాపు ఒక గంట పాటు తీవ్రమైన ఉరుములు మెరుపులతో ఎడతెగని గాలి వాన కురిసింది. గాలివాన బీభత్సంతో గ్రామాల్లో కరెంటు స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పలు గ్రామాలలో రోడ్డుపై చెట్లు విరిగి పడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. గ్రామాల్లోని రైతులు కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం, మిర్చి, మొక్కజొన్న వర్షానికి నీట మునిగింది. చేతికి వచ్చిన పంట నీట మనగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. రాయపర్తి గ్రామానికి చెందిన అల్లం శ్రీనివాస్ ఇల్లు



పైకప్పు రేకులు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఇంట్లో నిద్రిస్తున్న శ్రీనివాస్ పై రేకులు పడడంతో కాలు విరిగినట్లు తెలిపారు. గాలివాన బీభత్సం వల్ల తన కుటుంబం ఆగమైందని తమను ఆదుకోవాలని అధికారులను కోరారు. అదే గ్రామానికి చెందిన కూరాకుల మహేందర్ ఇంటిపై చెట్టు విరిగిపడింది. మార్క సమ్మయ్య ఇంటి గోడ దెబ్బతిన్నట్లు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు కామిద్రి ఉపేంద్ర ఇంటి పైకప్పు, మాజీ ఎంపీటీసీ అప్పం చేరాలు ఇంటి పైకప్పు కొట్టుకుపోవడంతో వారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అధికారులు తమ ఇళ్లను పరిశీలించి సాయం అందించాలని వేడుకుంటున్నారు. బుధవారం రోజున దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు తెలిపారు.







## ఫర్టిలైజర్ షాప్ ధ్వంసం

- రూ.10.50 లక్షల నష్టం

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మంగళవారం రాత్రి గాలి వాన దుమారానికి ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని అన్నదాత ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపు ధ్వంసం అయింది. బాధిత షాప్ యజమాని హర్షం కుమారస్వామి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గాలి దుమారానికి ఫర్టిలైజర్ షాప్ రేకులు లేచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో షాపులో ఉన్న 20 20 0 13 బస్తాలు 569, 16 16 బస్తాలు 145, యూరియా బస్తాలు 222 , అమోనియా బస్తాలు 63 వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయని బాధితుడు కుమారస్వామి విలపిస్తూ తెలియజేశాడు. దీంతో రూ.10.50 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం తనను అన్ని విధాల ఆదుకోవాలని వేడుకున్నాడు.





## విద్యుత్ సౌకర్యానికి ఆటకం..

**వరంగల్ వాయిస్, శాయంపేట :** గాలి బీభత్సానికి శాయంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. శాయంపేటలో 11 కేవీ లైన్ లో రెండు పోల్స్, గట్లకానిపర్తి పరిధిలో ఎల్టీ లైన్ లో ఐదు పోల్స్, కొత్తగట్టు సింగారంలో 11 కేవీ పోల్స్ రెండు, నేరేడుపల్లిలో రెండు పోల్స్, పెద్దకొడేపాకలో 11 కేవీ ఒక్క పోల్ ఎల్టీ లైన్ లో రెండు, గట్లకానీపర్తిలో 33కేవీ లైన్ లో ఒక పోల్ డ్యామేజ్ అయినట్లు అధికారులు ప్రకటించారు.



## లక్షల్లో నష్టం

**- దొమ్మటి కుమార్ స్వామి, మిర్చి రైతు**

లక్షలు ఖర్చు చేసి మిర్చి పండిస్తే గాలి వాన మా బతుకులను రోడ్డు పాలు చేసింది. రెండు, మూడు రోజుల్లో మార్కెట్ కు తరలిద్దామనుకున్న సమయంలో ఒక్క సారిగా కురిసిన భారీ వర్షం అన్నదాతలను ఆగం చేసింది. పంట నీటి పాలు కావడంతో అప్పులే మిగిలాయి. ప్రభుత్వం స్పందించి రైతులకు అండగా నిలవాలి. నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి.

3
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, ఏప్రిల్ 16, 2025

# భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**➲ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**వరంగల్ వాయిస్, ములుగు :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 17 నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుంచి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకు ముందు భూ భారతి చట్టం విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా ప్రచారం అవాస్తవం

**జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా**



**వరంగల్ వాయిస్, ములుగు :** రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసిన యెడల సంబంధిత అకౌంట్ హోల్డర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కోతుల బెడదతో భయభ్రాంతుల్లో ప్రజలు

**కార్పొరేటర్ మరుపల్ల రవి**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలో కోతుల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురై గాయాల పాలవుతున్నారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు ప్రతాప్ నగర్ లో ముకుమ్మడిగా కోతులు తమ నివాసం వద్ద ఉన్న గుడిమల్ల కవితను చీరను లాగి మీదికి వస్తున్న క్రమంలో ఇంట్లోకి పరిగెత్తాలని ప్రయత్నించి కవిత కింద పడటం వల్ల ఎడమ చేయి విరిగిన విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ మరుపల్ల రవి పరామర్శించి వారిని ఓదార్చారు. కొన్ని ప్రాంతాలలో ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. కోతులు కుక్కల దాడి వలన గాయపడిన నిరుపేదలకు మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ విషయాన్ని మేయర్, కమిషనర్, సీఎంహెచ్ఓ, ఎంహెచ్ఓల దృష్టికి తీసుకువెళ్లానని వారికి తెలిపారు.

# ఫొటో, వీడియో జర్నలిస్ట్ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక



**● అధ్యక్షుడిగా సంపేట సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బోల్ల అమర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో, వీడియో జర్నలిస్టుల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని అడహక్ కమిటీ నేతలు దాసరి శ్రీనివాసులు, గోకారపు శ్యామ్, ఆవుల సంపత్ కుమార్, మోహన్ (మున్న), బెలిదే శ్రీనివాస్ లు ఎన్నుకున్నారు. ఫొటో వీడియో జర్నలిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సంపేట సుధాకర్ (ఫొటో జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా బోల్ల అమర్(వీడియో జర్నలిస్ట్, సాక్షి టీవీ), కోశాధికారిగా గొట్టి వెంకన్న(నమస్తే తెలంగాణ, ఫొటో జర్నలిస్ట్), ఉపాధ్యక్షులుగా చేతి శ్రీనివాస్( ఫొటో జర్నలిస్ట్, వెలుగు పేపర్ ), తోట తిరుమల్ (వీడియో జర్నలిస్ట్, సీవీఆర్ న్యూస్), జాయింట్ సెక్రటరీలుగా సీనియర్ ఫొటో జర్నలిస్ట్ దిలీప్, బోడిగే శ్రీనివాస్ (వీడియో జర్నలిస్ట్, టీవీ5), కార్యవర్గ సభ్యులుగా హరీష్ (ఫొటో జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి), రమేష్( ఫొటో జర్నలిస్ట్, మన తెలంగాణ), మోహన్ అలియాస్ మున్నా (వీడియో జర్నలిస్ట్, టీవీ9), నయీం పాషా (వీడియో జర్నలిస్ట్, కే టైమ్స్), రమేష్ (99టీవీ)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఫొటో వీడియో జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో ప్రభుత్వములోని పెద్దల సహాకారంతో ముందుకు వెళతామని హామీ ఇచ్చారు. తమ సంక్షేమ సంఘము బలోపేతం కోసం అందరం కలిసి సంఘం చిట్టి నిర్వహించుకునేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఫొటో, వీడియో జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలో గల స్టాండర్డ్ ఉన్నత పాఠశాలలో బుధవారం పూర్వ ప్రాథమిక విభాగంలో నర్సరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్టు కే.రమాదేవి విద్యార్థులను పై తరగతికి అర్హులుగా ప్రకటిస్తూ ప్రగతి పత్రాలను అందజేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను సమాజంలో ఒక ప్రత్యేక వ్యక్తిత్వం గల చిరంజీవులుగా ఎదగాలని, ఒక తల్లి అలాంటి ప్రయత్నంలో ఉండాలన్నారు. వేసవి సెలవులలో పిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఈనాటి విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాల ఇంచార్జి భారతి, ప్రాథమిక పాఠశాల కోఆర్డినేటర్ జయశ్రీ, క్లాస్ టీచర్ శాలిని, రజిత, రమ్య సుధ, సుష్మ, ప్రిన్సిపల్ కృష్ణా కర్ రాజు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** సింగపూర్ గ్రామానికి చెందిన ఆత్మీయుడు ముద్రవేణి రవితేజ-వైశాలి వివాహం బుధవారం సుల్తానాబాద్ లో జరిగింది. ఈ వివాహానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏఎంసీ చైర్ పర్సన్ కు సన్మానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వీణవంక మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వీణవంక మండలంలో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ తో పాటు నిధుల మంజూరు చేయవలసిందిగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందంలను కోరారు. స్పందించిన చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం మాట్లాడుతూ వీణవంక మండలలో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి నిధుల విషయమై రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబుల దృష్టికి తీసుకువెళ్లానని హామీ ఇచ్చారు.

# అంగన్వాడీకి జారుడుబల్ల బహుకరణ



**వరంగల్ వాయిస్, నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ 1, 2 కేంద్రాలకు జారుడు బల్ల బహుకరించారు. సౌత్ ఆఫ్రికాలో ఉంటున్న ఎన్ రెడ్డి మనిషా- భగవాన్ రెడ్డిల కూతురు హన్విక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ కు బహుమతిగా ఇచ్చారు. దీనిని అంగన్వాడీ సూపర్ వైజర్ కందుల శ్రీదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్, మేకల సత్యపాల్, ఆయాలు సుశీల, అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్ పార్టీదే

## ➲ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ వాయిస్, ఐనవోలు :** రైతులకు అండగా ఉంటూ, వారికీ ఆర్థికంగా తోడ్పాటు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామంలోని నందనం రైతు సేవా సహకార సంఘం (ఎఫ్.ఎస్.సీ.ఎస్) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావుతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. నందనం ఎఫ్ ఎస్ సీఎస్ నుంచి కర్షకమిత్ర లోన్లు పొందిన వారికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలే గొప్ప సంకల్పంతో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. అయినప్పటికీ అయినప్పటికీ రైతులకు గిట్టుబాటు కావడం



లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర పెంచాలని, కనీసం 3000 వేల రూపాయలు ఉండే విధంగా పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కాబట్టి, కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, నందనం రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్స్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్ద రథోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్ద రథోత్సవం 4వ రోజు  పిన్న వారి వీధి ఎల్లం బజార్ జేపీఎన్ రోడ్డు మీదుగా గిర్మాజీపేట్ మీదుగా హనుమాన్ టెంపుల్ దగ్గర ఈరోజు వరకు కొనసాగింది. స్థానిక పురవీధుల్లో తిరుగుతున్న సందర్భంలో ప్రజలు, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, స్థానిక ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్, కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, ఈవో మిట్టపల్లి భాస్కర్, గోవిందరాజు స్వామి చైర్మన్ మారిపల్లి సంజీవరావు, ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్స్ యాట సత్యనారాయణ, గూడ శారద, గుల్లపల్లి రామకృష్ణ, దౌడు నాగరాజ్, అర్చకులు వారయోగుల లక్ష్మణస్వామి, స్థానిక పెద్దలు ఇప్పు ఆదినారాయణ, పర్ర శ్రీనివాస్, బండి శంకర్, మహేష్, రాజు శంకర్, సందీప్, వంశీ, గోపీచందర్, రాజేష్, శివ, ప్రభాకర్, విజయ్, వేణు, రాజు, అర్చకులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు వాటర్ క్యాన్లు, టవల్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకొని డ్యూటీలు చేయాలని వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు వాటర్ క్యాన్లు, టవల్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎం పాల్గొని మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రతి ఉద్యోగి తగు జాగ్రత్తలు తీసుకొని డ్యూటీ చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లు ఎండ వేడితో పాటు, ఇంజిన్ వేడీ తట్టుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని తెలుపుతూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నెత్తికి టవల్ చుట్టుకోవడంతో పాటు మంచినీరు తాగుతూ ఉండాలన్నారు. ఇందుకు గాను ప్రతి డ్రైవర్ కు 5లీటర్ల వాటర్ క్యాన్, జ్యూట్ బ్యాగు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, టవల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు కె.భానుకిరణ్, మహేష్, హనుమకొండ డిపో ట్రాఫిక్ సూపర్ వైజర్, నజియా సుల్తానా, మెకానిక్ సూపర్వైజర్ వి.చంద్రశేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, గణపురం :** చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లిలో వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల గాలి దుమారం రావడంతో గ్రామంలోని వీధిలైట్లు మొత్తం కాలిపోయాయని, రాత్రిళ్లు అంధకారం ఉంటోందని పేర్కొన్నారు. వేసవిలో దొంగల బెడద దృష్ట్యా వీధి లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పోలీసులతో చర్చించి కొత్తగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, గ్రామంలో చెత్తా చెదారం తొలగింపజేయాలని, డ్రెయినేజీ కాల్వల నిర్మించాలని కోరారు. గ్రామస్తులు దొంగల నవీన్ రెడ్డి, హరిప్రసాద్ యాదవ్, పప్పు నరేశ్ ముదిరాజ్, వేములపల్లి దేవరాజ్, కంకణాల అవినాశ్, వంశీ, దొంగల మహిపాల్ రెడ్డి, దామెర కుమార్, సాంబరాజు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

## ఈద్గా, కబ్రస్తాన్ ప్రహరీల నిర్మాణానికి నిధులు

## మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజా



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఖా జా అన్నారు. బుధవారం ఆత్మకూరు మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజా, జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి  శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాజా మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో ఈద్గా, కబ్రస్తాన్ల చుట్టూ ప్రహరీల నిర్మాణానికి  పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిల ప్రత్యేక చొరవతో నిధులు మంజూరైనట్లు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ అధ్యక్షులు ఎండీ ఫసీ, ఎండీ నసీరుద్దీన్, ఎండీ రియాజ్, ఎండీ ఫయాజ్, ఎండీ యాకుబ్ పాషా లేమ, ఎండీ చాంద్ పాషా, ఎండీ మదార్ తదితరులు పాల్గొన్నారు.

## సంకీర్తన సంప్రదాయమే

# సనాతన ధర్మానికి ఊపిరి

## మే 7న హైందవ భక్తి కళా సమ్మేళనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి బుధవారం వరంగల్ భద్రకాళి ఆలయాన్ని సందర్శించారు. తిరుపతి తరహాలో "యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలని, మే 7న ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి నేతృత్వంలో జరగబోవు హైందవ భక్తి కళా సమ్మేళనానికి వేలాది భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత ప్రచార గోడపత్రికలను భద్రకాళి ఆలయ మండపంలో భద్రకాళి ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, గోవిందరాజుల గుట్ట ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి సమక్షంలో ఆవిష్కరించారు. హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధికార ప్రతినిధి (హెచ్ పీఈ) మల్లికా వల్లభ, గోవిందరాజుల గుట్ట ఆలయ అర్చకులు లక్ష్మణస్వామి, ప్రసాద్, మురళి, మణికంఠ, వరుణ్, జైభారత్ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి రాజు, జైహో రాష్ట్ర నాయకులు ఖదిజ్ఞాసి గగన్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జానపద కళా గురువులు, జానపద కళాకారులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**వరంగల్ వాయిస్, జనగామ :** నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెంచారపు బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ, నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ బీజేపీ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. పీసీసీ సభ్యులు చెంచరాపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల భారతదేశ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈడీ పేరుతో దేశంలో ఉన్న అనేక పార్టీలను భయభ్రాంతులకు గురి చేసి బీజేపీ పబ్బం గడుపుకునే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉంటే ఈ దేశంలో రాజకీయంగా మనుగడ ఉండదనే విషయం తెలిసి సోనియా గాంధీ రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తె వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఈ దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి ఉందని, మీరు చేసే నీచమైన పనులకు, డ్రామాలకు భయపడే వాళ్లం కాదని ఈ సందర్భంగా బీజేపీనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, డాక్టర్ రాజమౌళి, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీనివాస్, గాదెపాక రామచంద్రం, జక్కుల వేణు, బక్క శ్రీను, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, జంపన్న, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, చెంచారపు కరుణాకర్ రెడ్డి, ఇస్మాయిల్, మోర్తల ప్రభాకర్, మచ్చ ప్రవీణ్, కడారు ప్రవీణ్, మిద్దెపాక స్టాలిన్, బోరెల్లి సిద్దులు, అర్షద్, సంజీవ్ రెడ్డి, మల్లారెడ్డి, ఎదునూరి యాదగిరి, ఉల్లెంగుల శ్రీను, నోముల సోమయ్య, పాము నరసింగరావు, విజయ్, మల్లారెడ్డి, అలిమొద్దిన్, గిరి అజాం, యుగంధర్, బిర్రు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ బక్క ప్రవర్ధన్, కమాల్, సలీం, ఉడుముల నరసింగరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ అభిమానులు తరలి వచ్చి నిరసన వ్యక్తం చేశారు.

# విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తాం

## ◆ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్లాంట్‌ను ప్రారంభించి, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో కీలక పాత్ర వహించారు. అనంతరం వారు పాఠశాలలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వాన్ని గల సావిత్రి భాయికి ఈ నివాళి ఓ స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఒక గొప్ప ముందడుగు. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి మంచి నీరు, శుభ్రమైన వాతావరణం ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కలుగుతుంది. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మనందరం సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని, ఆమె చూపిన మార్గం యువతకు దిక్సూచి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరి హత్యకు నిరసనగా తరగతుల బహిష్కరణ



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రేమ పేరుతో మోసగించి పెళ్లి చేసుకోమనే సరికి ఇబ్బందులు పెడుతూ నానా రకాలుగా నయవంచన గురిచేసి మరొక స్త్రీని వివాహమాడడం కుక్కల జానారెడ్డి అనే వ్యక్తి విషమిచ్చి చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కుక్కల జానారెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని స్వేరో నెట్ వర్క్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చిలుకబత్తిని వీరన్న ఆదేశాల మేరకు ఫెరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో సాంకేతిక విద్య పాలిటెక్నిక్ బీఈడి కళాశాలల తరగతుల బహిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మల్లేశ్వరి స్వేరో హత్యకు నిరసనగా సంతాపం తెలిపి ర్యాలీ నిర్వహించారు. స్వేరో నెట్వర్క్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఎల్తూరి శ్రీ వర్ధన్, వినయ్, అజయ్, శిల్ప, సృజన, మంజు, బిందు, శ్రీ సాయి, కల్పన, విదర్భ, స్వేరో విజయ్, వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రమణ మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు



**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.రమణ ఆదివారం అనారోగ్య కారణాలతో మరణించారు. ఆయన సంస్మరణ సమావేశం జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్ లో బుధవారం జిల్లా అధ్యక్షుడు ఎన్ ఎన్ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ టీపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ కందుకూరి రమణ నిరంతరం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఒకవైపు ఉద్యమిస్తూనే సామాజిక సమస్యల సాధన కోసం శ్రామిక వర్గాల అభివృద్ధి కోసం పనిచేశారని కొనియాడారు. జిల్లా పూర్వ అధ్యక్షుడు బి.లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు ఎన్ ఎన్ రాజు మాట్లాడుతూ కె.రమణ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమ బలోపేతానికి ఏర్పడ్డ టీటీఎఫ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ, టీపీటీఎఫ్, టీడీటీఎఫ్, టీటీఎఫ్ మూడు సంఘాల ఐక్యతకోసం టీపీటీఎఫ్ పునర్నిర్మాణానికి ప్రధాన భూమిక పోషించి ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినారని తెలిపారు. రమణ మరణం పట్ల టీపీటీఎఫ్ జనగామ జిల్లా కమిటీ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంకుశావలీ, జిల్లా బాధ్యులు వజ్రయ్య, రాజేందర్ కుమార్ బానోతు వెంకన్న, ప్రభాకర్, దూడల రమేష్, శ్రీనివాస్ వరప్రసాద్, గణేష్, రాజయ్య, లచ్చిరాం తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఎన్ ఎన్ రాజు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ అంకుశావలీ పాల్గొన్నారు.

# కస్తూరి విజయం.. పట్టుదలకు నిదర్శనం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ :** సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ ఆవిష్కరించిన కస్తూరి విజయం (కేజీబీవి విద్యార్థుల విజయగాథల) పుస్తకాన్ని బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు జీసీడీఓ గౌసియా బేగం, ఏపీఎం శ్రీనివాస్ లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2004లో నెలకొల్పిన కేజీబీవీల్లో చదువుకొని వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న 60 మంది పూర్వ విద్యార్థులను గుర్తించి, కస్తూరి విజయం అనే పేరుతో పుస్తకాన్ని సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ రూపొందించింది. ఈ పుస్తకంలో జిల్లాలోని వివిధ కేజీబీవీలలో చదువుకున్న ఆరుగురు పూర్వ విద్యార్థులకు చోటు దక్కడంతో వారికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. అదే విధంగా మరింత మంది పూర్వ విద్యార్థినుల వివరాలను సేకరించి, వారి విజయాలను ప్రస్తుత విద్యార్థినులకు తెలియజేసి, స్ఫూర్తిని కలిగించాలన్నారు. అలాగే ఆన్ లైన్ లో నిర్వహిస్తున్న ఈఏపీసెట్, లాసెట్ శిక్షణ తరగతులకు విద్యార్థులు ఖచ్చితంగా హాజరు కావాలని, అలాగే పీజీసీఆర్టి తరగతులకు కూడా క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని, తద్వారా మంచి ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని, అందుకోసం వారిని ఎంతగానో ప్రోత్సహించాలని సూచించారు.

# పేదోడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రతి పేదవాడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో బుధవారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడారు. సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎవ్వరూ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, చిన్నల గోనాథ్, మడికొండ సంపత్, పసుల రమేష్, రఘుపతి గౌడ్, దుబాసి వెంకటస్వామి, పురండ్ల వేణు, పబ్బ శ్రీనివాస్, ధర్నా వేణుగోపాల్, బొమ్మకంటి చంద్రమౌళి, దుప్పటి సాంబశివుడు, బోచ్చు శ్రీనివాస్, బొచ్చు మోహన్ కిషోర్, రమేష్, సదయ్య, రాజేష్ కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# భీంపల్లిలో పేరెంట్స్-టీచర్స్ మీటింగ్



**వరంగల్ వాయిస్, కమలాపూర్:** మండలంలోని భీంపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ప్రత్యేక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికొండ వీరస్వామి మాట్లాడుతూ తమ పాఠశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే విద్యా సంవత్సరంలో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల గ్రామంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు చూపిన సహకారం చిరస్మరణీయమని ప్రశంసించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై మరింత శ్రద్ధ చూపాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం పని చేస్తున్న విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ భీంపల్లి ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, జ్యోత్స్న, సుజాతలు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్లు వరలక్ష్మి, సులోచన, ప్రీ ప్రైమరీ టీచర్ పూజితతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రిలే దీక్షలకు వ్యాపార వర్గాల మద్దతు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా విచ్చేసి ఈ ప్రాంత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ అన్నారు. బుధవారం అమరవీరుల స్తూపం దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను తొర్రూరు వ్యాపార వర్గాలు సందర్శించి ఈ పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది. అనంతరం తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా ఈ ప్రాంతంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కానీ సౌకర్యాలు గాని లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వంలోనే మంజూరైన వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో కాకుండా దూరంగా నిర్మించే ఆలోచనలను విరమించుకోని, ప్రజలకు అందుబాటులో ఉండే తొర్రూరు పశువుల సంతలో ఆసుపత్రి నిర్మాణం చేపడితే ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. తొర్రూర్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏటీవో కార్యాలయం ఫైర్ స్టేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత రెండు సంవత్సరాలుగా అనేక రూపాల్లో చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదికకు వారు అభినందనలు తెలిపారు. ఈ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికైనా తొర్రూరు వ్యాపార వర్గాల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి హీరదర్, సీహెచ్ శ్రీనివాస్, తోట శ్రీనివాస్, సత్యనారాయణ, జయప్రకాశ్, చక్రపాణి, బిజ్జాల వెంకటరమణ, అమరేందర్, వనమాల ప్రకాష్, బీఎస్పీ పార్టీ నాయకులు ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం, నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, సురేష్ బాబు తదితరులు మద్దతు తెలియజేశారు.

# సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం

## ➲ సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి




**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** దేశంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైనదని కర్రే భిక్షపతి తెలిపారు. బుధవారం కాజీపేట మండల 31డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతంలో సీపీఐ న్యూశాయంపేట శాఖా మహాసభకు హనుమకొండ జిల్లా సమితి సభ్యులు, వేల్పుల సారంగపాణి అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే చర్యల్ని తీవ్రంగా ఖండించారు. పెట్టుబడిదారి వర్గాన్ని కూలదోసి శ్రామిక శ్రేయో రాజ్యం అయినటువంటి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి వర్గ పోరాటాలని తీవ్రతరం చేస్తామని తెలిపారు. పేదలు ధనికుల మధ్య తీవ్ర అంతరాలు దీనికి దారితీస్తాయని పేర్కొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ న్యూ శాయంపేట పేదలు గుడిసెలు వేసుకొని 15 సంవత్సరాలుగా ఎండలో వానలో కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, స్థానికులకే ప్రభుత్వం నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్స్ లను కేటాయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మే నెల 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. న్యూ శాయంపేట సీపీఐ శాఖ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. శాఖ కార్యదర్శిగా వేల్పుల సారంగపాణి, సహాయ కార్యదర్శిగా లక్కాకుల రాము, కోశాధికారిగా వేల్పుల వీరేశం, కార్యవర్గ సభ్యులుగా మద్దెల శ్రీనివాస్ , పిండి శ్రీనివాస్, వేల్పుల వసంత, మహేష్, గద్దల కోమల ఎన్నికయ్యారు. ఈ శాఖ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్.అశోక్ స్టాలిన్, సహయ కార్యదర్శి మద్దేల ఎల్లేష్, జిల్లా ఏఐఎస్ఎఫ్, జాతీయ నాయకులు స్టాలిన్, సీపీఐ పార్టీ జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, కాజీపేట మండల సీపీఐ కార్యదర్శి మునిగాల భిక్షపతి, సహాయ కార్యదర్శి మాలోతు శంకర్ ఎన్నుకోవడం జరిగింది.

## పోషకాహారంపై అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సింగరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీవ్రంగా పోషణ లోపంతో ఉన్న పిల్లలను సాధారణ బరువుకు తీసుకురావడానికి తల్లులకు అవసరమైన అవగాహన కల్పించారు. పోషణ రహిత గ్రామంగా మారకుండా నివారించేందుకు, గ్రామస్తులకు, తల్లులకు పోషకాహారం, పరిశుభ్రత ప్రాధాన్యతపై సూపర్ వైజర్ పద్మావతి వివరించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, వాటి వినియోగంపై సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, గర్భధారణ సమయంలో నుంచే తల్లి, శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ భిక్షపతి, అంగన్వాడీ టీచర్ వాణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ ప్రావీణ్యకు బీజేపీ నేతల వినతి



**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలో తక్షణమే బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలంటూ భారతీయ జనతా పార్టీ నేతలు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. దామెర మండల బీజేపీ అధ్యక్షుడు వెల్పుల రాజ్ కుమార్ నేతృత్వంలో, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, దామెర మాజీ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, బత్తుల సుమంత్ తదితరులు కలెక్టర్‌ను కలసి విన్నవించారు. ఈ సందర్భంగా డా. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ దామెర గత తొమ్మిదేళ్లుగా మండల కేంద్రంగా ఉన్నా ఇప్పటికీ బ్యాంకింగ్ సదుపాయాలు లేకపోవడం ప్రజలకు తీవ్రమైన సమస్యల్ని తెచ్చిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నక్సలైట్ బెదిరింపుల నేపథ్యంలో వరంగల్‌కు తరలించబడిందని గుర్తు చేశారు. బ్యాంకింగ్ సేవలు లేకపోవడం గ్రామీణాభివృద్ధిని వెనక్కి నెట్టేస్తోందని, రైతులు, డ్వాక్రా మహిళలు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, పింఛన్ దారులు అందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా లాదెళ్ల, కోగిల్వాయి, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగులాపూర్ గ్రామాల ప్రజలు బ్యాంకు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రస్తుతం దామెరలో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ వంటి కీలక శాఖలు ఉన్నప్పటికీ, బ్యాంకు శాఖ మాత్రం లేకపోవడం బాధాకరమన్నారు. ఈ అంశాన్ని కలెక్టర్ పూర్తిగా గమనించి, సంబంధిత బ్యాంకు అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బీజేపీ నాయకులు తెలిపారు.

## రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గన్నార రమేష్ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంఘటితం చేస్తూ ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహాసభలో నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కొరకు సంఘటిత ఉద్యమాలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీఓసీ గౌరవ అధ్యక్షులు మధ్య ఎల్ఐసీ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, జిల్లా అధ్యక్షులు డిప్యూటీ కార్యదర్శి మాలోతి శంకర్ నాయక్, సీపీఐ మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, వివోసీ ఉపాధ్యక్షులు గుంటి రాజేందర్, వివోసీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు వెంకన్న, వివోసి నాయకులు రైలు పూర్ణచందర్, వివోసీ ఉపాధ్యక్షులు కుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొండా మురళిని కలిసిన జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతలు



**వరంగల్ వాయిస్, వరంగల్:** డెబ్బై ఏండ్ల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) సహకారంతో, తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వరంగల్ జిల్లా శాఖ ఎన్నికల్లో గెలిచిన నూతన కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్ నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ సమన్వయంతో గురువారం ఓసిటీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, నూతన కార్యవర్గ సభ్యులు ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు అందుకున్నారు. కొండా మురళీధర్ రావు నూతన కమిటీకి హార్దిక అభినందనలు తెలియజేశారు. తరువాత జర్నలిస్టులు జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జర్నలిస్టులకు సంబంధించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ సమస్యపై మంత్రి కొండా సురేఖ సహకారంతో పరిష్కారం చూపాలని కొండా మురళిని సభ్యులు విజ్ఞప్తి చేశారు. అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్ ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించగా, కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు జన్ను స్వామి, కూర్ణ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బొమ్మగాని సతీష్ గౌడ్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు ఎండీ బాబర్, ఎండీ అక్రమ్, ఎండీ హుస్సేన్ పాషా, యూనియన్ సభ్యులు కందుల శ్రీధర్, కుక్కమూడి గణేష్, సిద్దోజు నితీష్, దైనంపెల్లి చైతన్య, పారిజాతం సంతోష్ కుమార్, బాలాజీ, రమేష్ పెంచకం నరసయ్య, పాలడుగుల సురేందర్, మహేష్, బొల్లు రమేష్ పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ లోని కాశిబుగ్గ లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం చలివేంద్రం 13వ రోజు మజ్జిగను వంగరి రాజమౌళి –కాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు దేవులపెల్లి రాజేశ్వరి, మామిడాల ప్రమీల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్సా కృష్ణ, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, దాసి శివకృష్ణ , వంగరి రవి, సహాయ కార్యదర్శి క్యాతం శ్రీనివాస్ , కార్యవర్గ సభ్యులు మామిడాల సతీష్, బండారి లక్ష్మణ్, గాదె జగన్, బండారి రాజేశ్వరరావు, క్యాతం రవీందర్, కానుగంటి పవన్, గాజుల రాజేష్, వంగ ఐలయ్య, కోట నగేష్, కుమార్, అరికాల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల ఎంపికలో తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల చేతిపంపుల మరమ్మతులను చేయించాలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన వారి ఎంపికను ఇందిరమ్మ కమిటీతో కలిసి అధికారులు చేయాలన్నారు. మే నెల 2న ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు, ఆవాసాలకు తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అధికారులు అడిగిన పలు సందేహాలకు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు ఎంపీవోలు పాల్గొన్నారు.

## అంబాల రాజు-స్వప్నలకు ఫొటో బహుకరణ



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు–స్వప్న దంపతులకు జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలువేరు శ్రీకాంత్ నేత బుధవారం ఫ్యామిలీ ఫోటోను వారి నివాసంలో బహూకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు–స్వప్న దంపతులు మాట్లాడుతూ మా కుటుంబంపై ఉన్న గౌరవంతో మా ఫ్యామిలీ ఫోటోను అద్భుతంగా డిజైన్ చేయించి బహూకరించిన సిలివేరి శ్రీకాంత్ నేతకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



హనుమకొండ జిల్లా శాయంపేట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానాచార్యుడు వనం వెంకటేశ్వ ర్ రావు స్థితప్రజ్ఞుడు. విద్యార్థినీ విద్యార్థులకు అద్భుతంగా పాఠాలు బోధించే ఆయనొక హిమశిఖరం. పాఠశాలలో ప్రశాంతతకు ఆయన ప్రతిరూపం. విద్యా బోధనలో సవాళ్లను స్వీకరించే వ్యక్తిత్వం.. సంప్రదాయాల్ని గౌరవించే మనస్తత్వం ఆయన శైలి. మూడున్నర దశాబ్దాల పైచిలుకు విశిష్ట సేవలు అందించిన ఆయన ఏ పాఠశాలలో పనిచేసినా దానిని అన్ని విధాల అభివృద్ధి చేశారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించడంతో పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు.వ్యక్తిత్వ సంపన్నులైన వెంకటేశ్వరరావు విద్యార్థుల సేవకు అంకితమై నిష్టతో పనిచేస్తున్నారు.

- మ్యాథమెటిక్స్ లో అంతులేని ప్రతిభ
- ప్రభుత్వ అధ్యాపకుడిగా విశిష్ట సేవలు
- ఆయనకు ఆయనే సాటి.. బోధనలో మేటి
- పనిచేసిన ప్రతిచోట ప్రత్యేక గుర్తింపు



గడ్డం కేశవమూర్తి

# స్థిత ప్రజ్ఞుడు..

# వనం వెంకటేశ్వర్ రావు

ఈ తరం విద్యార్థులు గుర్తించుకోవాల్సింది ఒక్కటే.. పెద్దలను గౌరవించడం. అలాగే, నీతి నిజాయితీగా మసులుకోవడం. మన సంస్కృతి.. సంప్రదాయాలను గౌరవించడం . ఇది నా దేశం అనే ఆలోచన విద్యార్థుల్లో రావాలంటారు ఆయన. ఎందుకంటే దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు ఆ దిశగా ముందుకు వెళ్లాలంటారు వెంకటేశ్వరరావు. విద్యార్థి లోకానికి మనమే ఆదర్శంగా ఉండాలని తరచూ చెప్పే..వనం వెంకటేశ్వర్ రావు ఈనెల 17న శాయంపేట బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందుతున్నారు.

## జీవిత విశేషాలు..

1964 ఏప్రిల్ 5న వనం రుక్మిణి, వెంకట కిషన్ రావు దంపతులకు వెంకటేశ్వరరావు జన్మించారు. వీరి తల్లిదండ్రులకు మొత్తం ఐదుగురు సంతానం. వెంకటేశ్వరరావుకు అన్న, అక్క, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు రాయపర్తి ఉన్నత పాఠశాలలో చదివారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ అభ్యసించారు. 1985లో హనుమకొండ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో బీఈడీ, ఆ తర్వాత ఎంఎస్సీ పూర్తి చేశారు. 1989 మే 18న తరిగొప్పులకు చెందిన శైలజను వెంకటేశ్వరరావు వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు కలిగారు. పెద్ద కుమార్తె శ్రావ్య, చిన్న కూతురు శృతి ఇరువురు సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. వీరిద్దరి వివాహం హనుమకొండలో అంగరంగ వైభవంగా జరిపించారు.

## ఉద్యోగ ప్రస్థానం..

వనం వెంకటేశ్వరరావు కొంతకాలం హనుమకొండలోని కాకతీయ హైస్కూల్, సెయింట్ థామస్ గ్రామర్ హైస్కూల్లో అధ్యాపకుడిగా సేవలందించారు. ఓవైపు ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తూనే డీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరయ్యారు. 1986 సెప్టెంబర్ 29న వర్ధన్నపేట మండలం గణేష్ కుంట తండా ప్రాథమిక పాఠశాలలో పోస్టింగ్ లభించినప్పటికీ, డిప్యూటేషన్ పై రాయపర్తి మండలం మైలారం యూపీఎస్ లో స్పెషల్ టీచర్ గా జాయినయ్యారు. 1987 మార్చి 25న రెగ్యులర్ స్కేల్ పోస్ట్ పై చింత నెక్కొండ పాఠశాల(హరిజనవాడ)కు బదిలీ అయ్యారు. 30 మాసాలు అక్కడ పనిచేసిన తరువాత స్కూల్ అసిస్టెంట్ (మ్యాథమెటిక్స్) గా పదోన్నతి పొందారు. 1989 సెప్టెంబర్ 23న జంగాలపల్లి ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లి 1995 మే 18 వరకు అక్కడ పని చేశారు. 1995 మే 19 నుంచి 2005 అక్టోబర్ 23 వరకు జడ్పీహెచ్ఎస్ ధర్మారంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. 2005 అక్టోబర్ 24 నుంచి నవంబర్ 21 వరకు స్టేషన్ ఘన్ పూర్ లో ఎమ్మార్పీగా సేవలందించారు. 2005 నవంబర్ 22 నుంచి 2009 జనవరి 29 వరకు వర్ధన్నపేట మండలం రామదన్ తండా అప్పర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గా సేవలు అందించారు. అనంతరం ప్యానల్ గ్రేడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొంది 2009 జనవరి 30 నుంచి 2009 జూలై 16 వరకు ధర్మసాగర్ మండలం తాటికాయల ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేశారు. తరువాత 2009 జులై 17 నుంచి 2014 జూన్ ఒకటో తేదీ వరకు శాయంపేట మండలం గట్ల కానిపర్తి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వర్తించారు. తరువాత బదిలీల్లో భాగంగా ఆయన శాయంపేట జడ్పీఎస్ఎస్ కు బదిలీపై వెళ్లారు. 2015 జూలై 8 నుంచి అక్కడ హెడ్మాస్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొంతకాలం డీసీఈబీ సెక్రటరీగా, శాయంపేట మండల నోడల్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించి ప్రజా ప్రతినిధులు, ప్రజలతో ప్రశంసలు అందుకున్నారు. ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను అనేక అవార్డులు లభించాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలచే సత్కారాలు పొందారు. పనిచేసిన ప్రతిచోట పాఠశాలలను, విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్దిన హెడ్మాస్టర్ వనం వెంకటేశ్వరరావు ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. వేసవి సెలవుల దృష్ట్యా ఈనెల 17న శాయంపేటలోని ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ లో ఆయనకు ఉద్యోగ విరమణ, అభినందన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ప్రతిభావంతుడు..


మ్యాథమెటిక్స్ లో అంతులేని ప్రతిభ వనం వెంకటేశ్వరరావు సొంతం. బీజ, క్షేత్ర, రేఖ, అంక గణితాలతో పాటు గణిత సూత్రాలను కంఠంలో నిక్షిప్తం చేసుకున్న ఆయన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేస్తారు. 38 సంవత్సరాల ఏడు నెలల రెండు రోజులు ప్రభుత్వ అధ్యాపకుడిగా విశిష్ట సేవలు అందించిన ఆయన ఎక్కడ పని చేసినా నిజాయితీగా సేవలందించారు. విద్యార్థి లోకాన్ని అన్ని విధాల తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేశారు. సమయపాలన పాటించడంలో ఆయనకు ఎవరు సాటి రారు. విధులపరంగా అలక్ష్యాన్ని అసలే సహించని ఆయన కార్య క్షేత్రంలో అందరూ భాగస్వాములు అయితే తప్ప సత్ఫలితాలు సాధించలేమంటారు. ముఖ్యంగా ప్రజల్లో సామాజిక అవగాహన కల్పించే కృషి జరగాలంటారు. శాస్త్రీయ పద్ధతులు వారికి నూరిపోస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి నిక్కచ్చిగా అందించాలి. కనుక, కీలక శాఖలో పని చేసే అధికారులు ప్రభుత్వ పథకాలను కచ్చితంగా అమలు చేస్తే సాధారణ పౌరుడు కూడా నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతాడు అంటారు. నేటి యువతపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉంది. కనుక యువత సన్మార్గంలో నడుస్తూ నీతి, నిజాయితీలతో కష్టించి పని చేయాలి. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలంటారు హెడ్మాస్టర్ వనం వెంకటేశ్వరరావు.









# మా ఉద్యమం ఆగదు

- డబుల్ బెడ్రూమ్స్ సాధనే లక్ష్యం
- మూడో రోజు ముగిసిన దీక్షలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ కోసం చేపట్టిన దీక్ష బుధవారం మూడో రోజు విజయవంతంగా ముగిసింది. తొలుత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి, అనంతరం ఎంజీఎం సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అక్కడినుంచి నేరుగా దేశాయిపేట లక్ష్మీ టౌన్ షిప్ లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరానికి చేరుకొని దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్ష శిబిరానికి మద్దతుగా సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, బీసీ జేఏసీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్ధం రాజు పాల్గొని మద్దతు తెలిపారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ చేసేవరకు అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు. యూనియన్లకు అతీతంగా చేస్తున్న దీక్షలో డబుల్ బెడ్ రూమ్స్ సాధించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఇప్పటి వరకు కలిసి రాని మిత్రులు ఇకనైనా దీక్షకు మద్దతుగా నిలవాలని కోరారు. ఎవరు ఎన్ని రకాల అవహేళనలు చేసిన నలుగురి కోసం చేసే ఉద్యమం విజయవంతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. మూడు రోజులుగా చేస్తున్న దీక్షలో పాల్గొని విజయవంతం చేసిన రాజకీయ నాయకులకు, ప్రజా సంఘాలకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.



### రేపు మానవ హారం..

తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని కోరుతూ గురువారం పోచమ్మ మైదాన్ కూడలిలోని రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేసి మానవహారం నిర్వహించనున్నట్లు పాత్రికేయులు ప్రకటించారు. 10 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని వెల్లడించారు.





# బైక్ దొంగ అరెస్ట్

- 18 బైకులు, సెల్‌ఫోన్ స్వాధీనం
- వీటి విలువ రూ.10 లక్షలుగా అంచనా

**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి క్రైం :** రద్దీ ప్రాంతాల్లో పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలనే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి సుమారు రూ.10 లక్షల విలువ కలిగిన 18 బైకులు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హసన్‌పర్తి మండల కేంద్రంలో ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి తన బైక్‌పై పోలీసులను గమనించి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని వాహనానికి సంబంధించిన ఆధారాలు అడిగితే, ఏవీ చూపించలేకపోయాడు. విచారణలో అతని అసలైన గుర్తింపు బయటపడింది. నిందితుడు జనగామ జిల్లా చిలుపూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ చందులాల్‌గా గుర్తించారు. ప్రస్తుతం హనుమకొండలోని గోపాల్‌పూర్‌లో నివాసముంటున్నారు. అతనికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో తన స్నేహితుడి లాగిన్ ఐడీతో జొమాటో, స్విగ్గీ, ర్యాపిడో సంస్థల్లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఆ ఆదాయం సరిపోకపోవడంతో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ద్విచక్ర వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. చందులాల్ హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు, హసన్‌పర్తి పరిధిలో మూడు, కాజీపేట సర్కిల్‌లో ఒక బైక్ చోరీ చేయగా, రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్‌లో నాలుగు, భువనగిరిలో రెండు, హైదరాబాద్‌లో ఒక బైక్ చోరీ చేశాడు. మొత్తం 18 బైకులు అతను చోరీ చేసి భద్రంగా దాచుకొని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు అతని నివాసం నుంచి చోరీకి గురైన వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమ్, ఏసీపీ తిరుమల్, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ చేరాలు, ఎస్ఐలు దేవేందర్, రవి, సిద్దయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకానంద్, కానిస్టేబుళ్లు క్రాంతి కుమార్, తిరుపతయ్య, భరత్‌కుమార్, దేవేందర్, మహేందర్, రమేష్, పూర్ణచారి, రాజ్‌కుమార్, సోమన్న, ధనుంజయ్, నాగరాజు, నవీన్‌లు కీలక పాత్ర పోషించారు. వారిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రశంసించారు.



# బండెనుక బండి కట్టి..


- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలాలి
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ పిలుపు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బండెనుక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి.. బయల్లెల్లి పోదాం రా రో.. మన కేసీఆర్ సభకు.. అంటూ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఆరెపల్లిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమన్ మాలాదారుడు 2వ డివిజన్ కు చెందిన ముల్కలపెల్లి రమేష్ తో కొబ్బరికాయ కొట్టించారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేద్దామంటూ నినదించారు. కార్యక్రమంలో జనార్ధన్, వినీల్ రావు, బండి రజినీకుమార్, బొమ్మగాని రాజేష్ గౌడ్, గండు రజినీకాంత్ యాదవ్, బచ్చు అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సన్నాహక సమావేశాలు..

బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో 4వ డివిజన్ పరిధిలోని పెద్దమ్మగడ్డ, యాదవ్ నగర్ లలో బుధవారం సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, మనోహర్, రఘువీర్, కిరణ్, రమేష్, ప్రవీణ్, జయరాం, ప్రశాంత్, అశోక్, అరవింద్, హరీష్, అజయ్, విజయ్, శాంతమ్మ, కోమల, రాజకుమారి, ఉదయాన, పార్వతి, పులోమణి, రోజా, యాదక్క తదితరులు పాల్గొన్నారు. యాదవ్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ, నాయకులు శ్యామ్‌రెడ్డి, విక్రమ్, ఆనంద్, ప్రశాంత్, వెంకన్న, చారి, సునిత, రాజయ్య, చేరాలు యాదవ్, సాంబయ్య, రమణ, సాంబశివ, ఇస్మాయిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# నాణ్యత ఎక్కడ..!

- దుబ్బతోనే కల్వర్టు పనులు
- కాంట్రాక్టర్ తో అధికారుల కుమ్మక్కు
- బీజేపీ అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పరిధిలో రోడ్డు నిర్మాణ పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయి. లక్షలాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లంద నుంచి జగన్ తండా, చంద్రు తండా, రాంధాన్ తండా మీదుగా పర్వతగిరి వరకు సుమారు రూ.6 కోట్ల వ్యయంతో ఏడు కిలో మీటర్ల మేర రోడ్డు నిర్మా ణం చేపట్టారు. అలాగే రూ.4 కోట్ల వ్యయంతో ఇల్లంద నుంచి జగ్గయ్యగూడెం వయా నందనం రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రెండు పనులు ఒకే కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. ఈ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్ల నిర్మాణాల్లో కనీస నాణ్యత పాటించడం లేదని, కల్వర్టుల నిర్మాణంలో దుబ్బ వాడుతూ చేతులు దులిపేసుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న ఈ రోడ్ల పనుల్లో అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టడంతో కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారని సంబంధిత తండావాసులు విమర్శిస్తున్నారు. అన్నీ తెలిసినప్పటికీ ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని ప్రతిపక్ష నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com